క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ ప్రచార రథాలు ప్రారంభం



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న తైనాల విజయకుమార్, తిప్పల నాగిరెడ్డి తదితరులు

పెదగంటాడ: జీవీఎంసీ73వ వార్డు కార్పొరేటర్ భూపతిరాజు సుజాత, 71వ వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు ప్రచార రథాలను మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, గాజువాక పరిశీలకుడు తైనాల విజయ్‌కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కు రిటైర్డ్ ఉద్యోగులకు సత్కారం



పరదేశిని సత్కరిస్తున్న నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి, తైనాల విజయకుమార్

పెదగంట్యాడ: విశాఖ ఉక్కులో సుదీర్ఘకాలం పనిచేసి రిటైర్ అయిన మార్టుపూడి పరదేశి, అండిబోయిన అప్పారావు, నక్క వెంకటరమణ, సంపంగి ఈశ్వరరావు, చిత్రాడ వెంకటరమణ, ఎన్నేటి రమణ, మంగాల శ్రీనివాసరావుల శేష జీవితం హాయిగా సాగాలని మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి, గాజువాక పరిశీలకుడు తైనాల విజయకుమార్ ఆకాంక్షించారు. స్టీల్‌ప్లాంట్‌లో పలు విభాగాల్లో పనిచేసి స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన వీరిని ఆదివారం ఘనంగాసత్కరించారు.

ఆకట్టుకున్న హ్యాక్‌థాన్

అగనంపూడి: కృత్రిమ మేధస్సు ద్వారా పర్యావరణం, వ్యవసాయం, సామాజిక సమస్యలకు పరిష్కారాలు రూపొందించే అవకాశం లభించిందని టెరావట్ పవర్ ల్యాబ్స్ లిమిటెడ్ కో ఫౌండర్ రణవీర్, హెచ్ఎస్‌బీసీ వైస్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర మణి అన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం హ్యాక్‌థాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములైన విద్యార్థులు ఆలోచనా ధోరణి, మారుతుందని... సృజనాత్మకతకు పదునుపెట్టడానికి ఇదో చక్కటి వేదిక అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధాకర్, డీన్లు మోహన్ మహంతి, రోహిత్‌కుమార్, సంపత్ దక్షిణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ సింగ్‌కు ఘన నివాళి



డాక్టర్ సింగ్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఉన్నతాధికారులు, నాయకులు

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ పూర్వ సీఎండీ డాక్టర్ బి.ఎన్. సింగ్‌కు స్టీల్‌ప్లాంట్ మాజీ ఉన్నతాధికారులు, కార్మిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఉక్కు ఎంపీ హాలులో ఆదివారం నిర్వహించిన సంతాపసభలో మాజీ సీఎండీ వై. శివసాగరరావు, మాజీ డైరెక్టర్లు కె.కె. రావు, వై.ఆర్. రెడ్డి, ఎన్.ఎస్. రావు, శంకర్. మాజీ ఈడీ రంజన్, సీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కాటం చంద్రరావు, కె.వి.డి. ప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు డి. ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె. అయోధ్యరామ్, రిటైర్డ్ ఉక్కు అధికారుల సంఘం అధ్యక్షులు మాటూరి శ్రీనివాసరావులు డాక్టర్ బి.ఎన్. సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ చరిత్రలో సింగ్ నిలిచి పోతారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కె.ఎస్.ఎన్. రావు, యు. రామస్వామి, పెంటకోట రామకృష్ణ, జి. బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు భగత్‌సింగ్

అగనంపూడి: స్వాతంత్య్ర సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా 79వ వార్డు అగనంపూడి సత్రం కూడలిలో ఆయన చిత్రపటానికి మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు చిత్తా రామారావు మాట్లాడుతూ భగత్‌సింగ్ స్ఫూర్తితో అన్యాయం జరిగినప్పుడు నిలదీయాలన్నారు. నాయకులు గవర సోమశేఖర్, కోసూరి తాతారావు, ఎ.వి. కృష్ణ పాల్గొన్నారు.



చైతన్య పాఠశాల ఎదురుగా డ్రైనేజీ ఇలా..



జీసీ రోడ్డు గాంధీ విగ్రహం సమీపంలో..

ఆదమరిస్తే అంతే..!

ప్రమాదాలను ఆహ్వానిస్తున్న కాలువలు

పెదగంట్యాడ: కాలువలు.. కల్వర్టులు.. ఓపెన్ డ్రైనేజీలు నోళ్లు తెరుచుకున్నాయి. ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి.. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఈ దుస్థితి నెలకొందని పాదచారులు, వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గంగవరం పోర్టు వంతెన సమీపంలోని స్టీల్‌ప్లాంట్ సెంటర్, దయాల్ నగర్ పెట్రోల్ బంక్, చైతన్య పాఠశాల సమీపంలో.. మదీనాబాగ్ ఏరియా తదితర ప్రాంతాల్లోని ప్రధాన కాలువలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కాలువలపై రక్షణ చర్యలు చేపట్టకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. రాత్రి వేళల్లో రోడ్ల పక్క నుంచి వెళ్తున్న సమయంలో ఎదురుగా వచ్చే వాహనాల విద్యుత్ వెలుగుల కారణంగా రోడ్డు కనిపించక పోవడంతో వాహనాలతో కాలువల్లోకి దూసుకెళ్తున్నారు.అపై గాయపడి ఆస్పత్రుల్లో చేరుతున్నారు. పెదగంట్యాడ జంక్షన్ మీదుగా ఇటు గంగవరం పోర్టు, అటు స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లేందుకు ఉద్యోగులు, కార్మికులు మూడు షిఫ్టుల్లో వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళల్లో ఈ కాలువల వద్ద ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. అలాగే మెడ్‌టెక్, హిందూజాకు వెళ్లే రోడ్డులోని కాలువలు కూడా ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కాలువలు, కల్వర్టులపై రక్షణ గోడలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.



ఇస్లాంపేట ప్రభుత్వ కళాశాల సమీపంలో కాలువ దుస్థితి



నెల్లిముక్కు 20-20 పార్కు సమీపంలో..



వేలాది మంది ప్రయాణించే గంగవరం పోర్టు వంతెన సమీపంలో..

కార్యకర్తలకు అండగా ‘డిజిటల్ బుక్’



డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న తిప్పల నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి, తైనాల విజయకుమార్ తదితరులు

పెదగంట్యాడ: వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవాలనే లక్ష్యంతో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ అందుబాటులోకి తీసుకువచ్చారని గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. పెదగంట్యాడలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం జగనన్న డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్‌ను గాజువాక పరిశీలకుడు తైనాల విజయకుమార్, పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్యాయానికి గురవుతున్న పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించేందుకు డిజిటల్ బుక్ అందుబాటులోకి తెచ్చారన్నారు. బుక్‌లో నమోదు చేసిన వివరాలు నేరుగా కేంద్ర కార్యాలయానికి చేరుతాయని చెప్పారు. తప్పుడు కేసులు నమోదుచేసినా, కూటమి నేతలు బెదిరించినా తమకు తెలిపితే పార్టీ అండగా ఉంటుందన్నారు. ఇబ్బందులు పెట్టే వారి పేర్లు డిజిటల్ బుక్‌లో నమోదు చేయాలన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరుతో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తల పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారన్నారు. అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారన్నారు. బాధితులందరికీ అండగా నిలిచేందుకే మన నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక డిజిటల్ బుక్ అందుబాటులోకి తెచ్చారని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే డిజిటల్ బుక్‌లో నమోదవుతుందని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మహ్మద్ ఇమ్రాన్, భూపతిరాజు సుజాత, వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీనివాసరావు, గొందేశి శ్రీనివాసరెడ్డి, మంత్రి శంకరనారాయణ, రావాడ శివ, నాయకులు రాజాన వెంకటరావు, పల్లా చినతల్లి, భూపతిరాజు శ్రీనివాసరాజు, గౌస్,మార్టుపూడి పరదేశి, జిలకర్ర నాగేంద్ర, కటికల కల్పన, కోమటి శ్రీనివాసరావు, బొడ్డ గోవింద్, గొందేశి వెంకటరమణారెడ్డి, డీవీ రమణ, ఎన్నేటి రమణ, చిత్రాడ వెంకటరమణ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

86, 87 వార్డుల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుల నియామకం

గాజువాక: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ గాజువాక నియోజకవర్గంలోని 86, 87 వార్డుల అధ్యక్షులను నియమించారు. 86వ వార్డు అధ్యక్షుడిగా చేగొండి శ్రీనివాసరావు, 87వ వార్డు అధ్యక్షుడిగా బొడ్డ గోవింద్‌ను నియమించారు. ఈ మేరకు కేంద్ర పార్టీ కార్యాలయం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.



చేగొండి శ్రీనివాసరావు, 86వ వార్డు అధ్యక్షుడు



బొడ్డ గోవింద్, 87వ వార్డు అధ్యక్షుడు

గుర్రం జాషువాకు ఘన నివాళి

పెదగంట్యాడ: నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా తన రచనలతో జాతిని జాగృతం చేశారని వైఎస్సార్‌సీపీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి అన్నారు. గుర్రం జాషువా జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవన్‌రెడ్డి మాట్లాడుతూ గుర్రం జాషువా రచనల్లో సామాజిక స్పృహ ఉండేదన్నారు. గబ్బిలం, పరదేశి, గిజిగాడు, క్రీస్తు చరిత్ర, సత్యహరిశ్చంద్ర తదితర కావ్యాలు రచించి మహా పండితుడిగా పేరు గాంచారన్నారు. అటువంటి కవిని గుర్తు చేసుకుని సమాజానికి మనవంతు సేవ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పల్లా చినతల్లి,గొందేశి శ్రీనివాసరెడ్డి, గంట్యాడ గోవిందరాజు,గ్రీవెన్స్ విభాగం అధ్యక్షుడు గొందేశి వెంకటరమణారెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, నక్క వెంకటరమణ, టీకేటి పెంటయ్య, కాకినాడ పెంటారావు, ములకపల్లి వెంకటేష్, మంత్రి శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.



జాషువా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దేవన్ రెడ్డి

బుద్ధ గయను బౌద్ధులకు అప్పగించాలి

ఉక్కునగరం: బుద్ధ గయను బౌద్ధులకు అప్పగించాలని విశాఖ బుద్దిస్టు సంస్థల అధ్యక్షుడు బోర వేణుగోపాల్ గౌతమ్ డిమాండ్ చేశారు. గయను బౌద్ధేతరుల చేతుల నుంచి విముక్తి చేయాలన్న డిమాండ్‌పై బుద్ధిస్టులు ఆదివారం సాయంత్రం స్టీల్‌ప్లాంట్ మెయిన్ గేటు వద్ద శాంతియుత నిరసన చేపట్టారు. వేణుగోపాల్ మాట్లాడుతూ యావత్ ప్రపంచ బౌద్ధులకు అతి పవిత్ర క్షేత్రం అయిన బుద్ధ గయను బౌద్ధేతరులకు అప్పగించడం దారుణమన్నారు. ఇటీవల బిహార్ ప్రభుత్వం చేసిన 1949 బీటీ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.బీటీఎంసీ కమిటీలో పూర్తిగా బౌద్ధులనే నియమించాలన్నారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 24న శ్రీలంకలో రోప్‌వే చేస్తూ మరణించిన ఏడుగురు బౌద్ధ భిక్షువులకు నివాళి అర్పించారు. గుర్రం జాషువా 130వ జయంతి సందర్భంగా జాషువా, అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మట్ట కృష్టారెడ్డి, చింత చిట్టారాజు, బాలభాస్కరరావు, డాక్టర్ వసంత, రాజేంద్రప్రసాద్, జి. రవికుమార్. కె. తేజేశ్వరరావు, ఎన్. ధర్మారావు,ఆర్. సూరిబాబు, గౌతం తదితరులు పాల్గొన్నారు.



శాంతియుతంగా నిరసన తెలుపుతున్న బౌద్ధులు

దుర్గమ్మ .. చల్లగ చూడమ్మా



మహాచండీదేవిగా అగనంపూడి దుర్గాలమ్మ



అన్న సమారాధనలో పాల్గొన్న దేవన్‌రెడ్డి తదితరులు

అగనంపూడి: శరన్నవరాత్రుల సందర్భంగా అగనంపూడిలోని దుర్గాలమ్మను మహాచండీదేవి రూపంలో అలంకరించారు. భవానీలు, భక్తులు కుంకుమ పూజలు చేశారు. బొర్రమాంబ పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో లలిత, విష్ణు సహస్ర పారాయణం చేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ చిత్తా గణేష్, నాయకులు గొల్లవిల్లి కనక భవాని, వెంకటరావు పాల్గొన్నారు.

- 85వ వార్డు దిబ్బపాలెంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఆదివారం అన్న సమారాధన ఏర్పాటు చేశారు. వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జి.పూర్ణానందశర్మ (పూర్ణ) పాల్గొని పూజలు చేసి అనంతరం అన్న సమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఇల్లపు ప్రసాద్ కర్రి దేవేంద్ర, గవర సోమశేఖర్, యలమంచిలి అప్పారావు, ఈగలనరసింగరావు, ఇల్లపు జువ్వాలు పాల్గొన్నారు.
- నూది కొండపై దుర్గా భవాని ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బల్ల పైడిరాజు దంపతులు, నాయకులు పాల్గొన్నారు.

గాజువాక: ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాజువాక హైస్కూల్ రోడ్‌లో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్‌రెడ్డి ప్రారంభించారు. వేలాది మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్ పర్సన్ పల్లా చినతల్లి, నాయకులు, నిర్వాహకులు ఎస్ఎండీ గౌస్, పల్లా సురేష్ కుమార్, జి.రామలక్ష్మి పాల్గొన్నారు.

అగనంపూడి: అగనంపూడి బ్రహ్మకుమారీస్ సంస్థ ఆవరణలో చైతన్య బాలలు నవదుర్గ అవతారాల్లో అలరించారు. బ్రహ్మకుమారీస్ జిల్లా కోఆర్డినేటర్ సోమేశ్వరి, అగనంపూడి ఇన్‌చార్జ్ రామకోటి పాల్గొన్నారు.



దిబ్బపాలెంలో అన్న సమారాధనను ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పూర్ణ



నవదుర్గా వేషధారణల్లో బాలలు

మహాచండీ దేవిగా దుర్గమ్మ



కణితికాలనీలో నిర్వహించిన అన్నవితరణలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కళానికేతన్ విద్యార్థులను అభినందిస్తున్న కోమటి శ్రీనివాస్

కూర్మన్నపాలెం: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఆదివారం దుర్గమ్మ మహాచండీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

భక్తులు అధిక సంఖ్యలో హాజరై దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. 87వ వార్డు యాదవ వీధిలో నిర్వహించిన పూజల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు కోమటి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం కళాప్రదర్శన చేసిన నృత్యకళానికేతన్ విద్యార్థులను వారు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు డి.తాతారావు, బి.రవి, జి.వెంకటరమణ. పి.దేముడు, ఆలయ కమిటీ పెద్దలు, భవాని భక్తులు పాల్గొన్నారు.

- కణితికాలనీలోని మీసేవా మైదానంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. 87వ వార్డు వైఎస్సార్‌సీపీ నాయకులు హాజరై భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డగోవింద, ప్రగడ శ్రీనివాస్, వై.రమణ. వెంకటరమణ, దానప్పలు గోవిందరాజులు పాల్గొన్నారు.

త్రిశక్తి ఆలయంలో మణిద్వీప వర్ణార్చన



మహాచండీదేవిగా మహాదుర్గ



భద్రలక్ష్మిగా మహాలక్ష్మి



భువనేశ్వరీదేవిగా మహా సరస్వతి

ఉక్కునగరం: త్రిశక్తి దేవాలయంలో ఏడో రోజు ఆదివారం మహాదుర్గ అమ్మవారు గులాబీ వర్ణం చీరలో మహాచండీదేవిగా, మహాలక్ష్మి అమ్మవారు నారింజ వర్ణం చీరలో భద్రలక్ష్మిగా, మహాసరస్వతి అమ్మవారు ఆకుపచ్చ వర్ణం చీరలో భువనేశ్వరీదేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఫణిశర్మ నేతృత్వంలో ఉదయం అమ్మవార్లకు సామూహిక మణిద్వీప వర్ణార్చన (కలశపూజ), సహస్ర కలువ పుష్పార్చన చేశారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఉక్కునగరం, పరిసర ప్రాంతాలకు చెందిన భక్తుల పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఉక్కు త్రిశక్తి ఆలయంలో మణిద్వీప వర్ణార్చన పూజలో మహిళలు

శాకాహారంతో ఆరోగ్యం

గాజువాక: అహింస పిరమిడ్ ధ్యానకేంద్రం ఆధ్వర్యంలో గాజువాకలో ఆదివారం శాకాహార సద్భావన ర్యాలీ నిర్వహించారు. గాజువాక హైస్కూల్ రోడ్‌లో ప్రారంభమైన ర్యాలీ అప్పన్న కాలనీ, బొజ్జన్న కొండ ప్రాంతాల్లో కొనసాగింది. నిర్వాహకులు శాకాహార విశిష్టతను వివరిస్తూ కరపత్రాలు, నినాదాల రూపంలో ప్రచారం చేశారు. ధ్యాన్య కేంద్రం నిర్వాహకుడు మీసాల శివగణేశ్వరరావు , ప్రతినిధులు కోసూరి నాగేశ్వరరావు, ఉమా మహేశ్వరి, బి.అప్పారావు, పి.ఎస్.ఎన్.మూర్తి, పద్మావతి, బాలాజీ, కనకరావు, సుబ్బారావు, అప్పలరాజు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ ధ్యాన కేంద్రం సభ్యులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

గాజువాక: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని 70వ వార్డు బీజేపీ నాయకులు డ్రైవర్స్ కాలనీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కేర్ ఆస్పత్రి, స్ఫూర్తి హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ వైద్య సిబ్బంది ఉచితంగా బ్లడ్ షుగర్, కంటి వైద్యం, దంత వైద్య సేవలను అందించారు. కార్యక్రమంలో బీజేపీ కో ఆర్డినేటర్ దీనంకొండ కృష్ణంరాజు, స్థానిక నాయకులు డి.పావని, బాటా శ్రీనివాస్, రోహిణి, వత్సవాయి పాల్గొన్నారు.



రోగులను పరిశీలిస్తున్న వైద్యులు